

గౌలిగూడలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన గోషామహల్ బీఆర్‌ఎస్ పార్టీ నాయకుడు అశీష్‌కుమార్‌యాదవ్ – అబిడ్స్



గుడిమల్కాపూర్‌లో అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించిన గుడిమల్కాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేశ్‌ముదిరాజ్ – అబిడ్స్



అంబేద్కర్ విగ్రహనికి నివాళులర్పించిన బీఆర్‌ఎస్ నాయకులు సురేశ్‌ముదిరాజ్ – అబిడ్స్



అంబేద్కర్ జయంతి వేడుకలలో పాల్గొన్న డి. గోపాల్‌జీ, కీర్తిరెడ్డి, సంజయ్‌గనాతే, రామకృష్ణ తదితరులు – అబిడ్స్



గన్‌ఫౌండ్రిలో అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించిన మాజీ కార్పొరేటర్ మమతా సంతోష్ గుప్తా దంపతులు – అబిడ్స్

# అందరికీ ఆరాధ్యుడు అంబేద్కర్



బాగ్‌అంబర్‌పేటలో అంబేద్కర్ ఫ్లెక్సీకి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

**• ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్**

అంబర్‌పేట, ఏప్రిల్ 14 :భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలు సోమవారం అంబర్‌పేట నియోజకవర్గంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, బస్తీ, కాలనీ అసోసియేషన్ సంఘాల ప్రతినిధులు అంబేద్కర్ విగ్రహాలు, చిత్రపటాలకు ఘనంగా నివాళులర్పించారు. ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, కార్పొరేటర్లు వై.అమృత, కన్నె ఉమాయాదవ్, దూసరి లావణ్యశ్రీనివాస్‌గౌడ్, ఇ.విజయ్‌కుమార్ గౌడ్, బీజేపీ నేత డా.ఎన్.గౌతంరావు తదితరులు నివాళులర్పించారు.

**గోల్నాక :** అంబేద్కర్ అందరి ఆరాధ్యుడని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. సోమవారం అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబర్ పేట శ్రీరమణ చౌరస్తా వద్ద నిర్వహించిన కార్యక్రమంలో కార్పొరేటర్ విజయ్‌కుమార్ గౌడ్‌తో కలసి ఆయన అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలేరు మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి డా.బీఆర్ అంబేద్కర్ ఒకవర్గానికి మాత్రమే దేవుడు కాదని, అందరికీ ఆరాధ్యుడని అన్నారు. ఆయన రచించిన రాజ్యాంగ స్ఫూర్తితో తెలంగాణలో సీఎం కేసీఆర్ సంక్షేమ, అభివృద్ధి పాలన అందించారని ఆయన గుర్తు చేశారుజ.అ గోల్నాక డివిజన్ తులసీరాంనగర్ లంకలో నిర్వహించిన కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్ గౌడ్ పాల్గొని అంబేద్కర్ కు నివాళులర్పించారు.

**కాచిగూడ :** అంబేద్కర్ జయంతిని సోమవారం కాచిగూడ లోని పలు ప్రాంతాల్లో అంబేద్కర్ విగ్రహాలకు ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్‌గోల్నాక కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్ గౌడ్, కాచిగూడ కార్పొరేటర్ ఉమాదేవి ఘనంగా నివాళులర్పించారు.



లింగంపల్లి చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్



శ్రీరమణ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి కార్పొరేటర్ విజయ్‌కుమార్‌గౌడ్ తో కలసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్



శ్రీరమణ చౌరస్తాలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఈస్ట్‌జోన్ అడిషనల్ డీసీపీ జె. నర్సయ్య తదితరులు



మోతి మార్కెట్లో నివాళులర్పించిన ఎమ్మెల్యే వెంకటేశ్, భీష్మ, బబ్లూ సింగ్, నాగేందర్ బాబ్జి తదితరులు



కృష్ణానగర్‌లో అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్‌గౌడ్



అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



తెలుగు యూనివర్సిటీ : నీలోఫర్ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు రవీందర్ ఆధ్వర్యంలో జరిగిన అంబేద్కర్ జయంతి వేడుకలలో సూపరింటెండెంట్ డాక్టర్ రవికుమార్



తెలుగువర్సిటీ :ప్రాంగణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఉపాధ్యక్షుడు వెల్దండ నిత్యానందరావు



తెలుగువర్సిటీ : అంబేద్కర్ విగ్రహానికి పూలమాలేసి నివాళులర్పిస్తున్న విశ్వహిందూ పరిత్ సభ్యులు



సింగరేణి భవన్‌లో నివాళులర్పిస్తున్న సీఎండీ బలరామ్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సుభానీ, ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ ప్రతినిధులు



ఇబ్రహీంబాగ్‌లో అంబేద్కర్ జయంతి వేడుకల దృశ్యం



లక్ష్మీనగర్‌లో నివాళులర్పిస్తున్న చంద్రశేఖర్‌రెడ్డి



మెహిదీపట్నం : గోల్కొండ ఆసుపత్రిలో నివాళులర్పిస్తున్న సూపరింటెండెంట్ డాక్టర్ పీవీ శ్రీనివాసరావు



మెహిదీపట్నం : అంబేద్కర్ జయంతి వేడుకలో నాయకులు బందులాల్, శివశంకర్, రేణుక, మాతంగి రమేశ్ తదితరులు

## రక్తదానం శిబిరం



అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని గోల్కొండ లోని రేతి గల్లీలో సోమవారం గోల్కొండ పోలీసుల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని ఏసీపీ సయ్యద్ ఫయాజ్, సీఐ సైదులు, అదనపు సీఐ రాజేంద్రప్రసాద్‌తో కలిసి ప్రారంభించారు. అనంతరం రక్తదానం చేసిన వారికి ఏసీపీ సయ్యద్ ఫయాజ్ సర్టిఫికెట్లను అందించారు.

– మెహిదీపట్నం, ఏప్రిల్ 14

## అరుణ జ్యోతి కి దళిత రత్న అవార్డు



నార్సింగి గ్రామ మాజీ వార్డు సభ్యురాలు, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పత్తి ప్రవీణ్ కుమార్ భార్య పత్తి అరుణ జ్యోతి కి సోమవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని దళిత రత్న అవార్డును ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అందించారు. ఈ కార్యక్రమంలో సంఘ సేవకులు, ఎస్సీఆర్పీ సొసైటీ జాతీయ అధ్యక్షుడు సిరుగుమల్లె రాజు వస్తాద్, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పత్తి ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

– మెహిదీపట్నం, ఏప్రిల్ 14

## అనాథాశ్రమానికి కూలర్ అందజేత




భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జోనల్ హెడ్ ధారాసింగ్ నాయక్ సోమవారం ఉస్మాన్ గంజ్‌లో ఉన్న బాల్యం చైల్డ్ కేర్ అనాథాశ్రమానికి ఎయిర్ కూలర్ ఉచితంగా అందజేశారు. అందులోని చిన్నారులకు ఓ పూట భోజనం ఏర్పాటు చేశారు.

– సిటీబ్యూరో, ఏప్రిల్14

## రజతోత్సవ సభను విజయవంతం చేయాలి

కాచిగూడ, ఏప్రిల్ 14 : ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను తుంగలో తొక్కేసి, ధనార్జనే ధ్యేయంగా సీఎం రేవంత్ రెడ్డి పాలన కొనసాగిస్తున్నాడని అంబర్‌పేట్ నియోజకవర్గ సీనియర్ నాయకుడు గోనే ప్రదీప్ రావు అన్నారు. సోమవార ఆయన మాట్లాడుతూ బీఆర్‌ఎస్ పార్టీ ఆవిర్భవించి 25 సంవత్సరాల లోకి వెళ్తున్న సందర్భముగా ఈనెల 27న వరంగల్లో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభకు పార్టీ కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలి వచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలన అన్ని రంగాల్లో పూర్తిగా విఫలం చెందాడని తెలిపారు. ఇప్పటికిప్పుడే తెలంగాణలో ఎన్నికలు పెడితే అఖండ మెజార్టీతో బీఆర్ ఎస్ పార్టీ 100కు పైగా సీట్లు గెలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ పాలన పట్ల ప్రజలు విసిగి చెందిన తెలంగాణ ప్రజలు కేసీఆర్ పాలనను కోరుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు.

## గృహిణి అదృశ్యం



సంధ్య

కాచిగూడ, ఏప్రిల్ 14: భార్య, భర్తల గొడవతో భార్య అదృశ్యమైన ఘటన కాచిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది.అడ్మిన్ ఎస్ఐ డి.సుభాష్ తెలిపిన వివరాల ప్రకారం.. సూర్యాపేటకు చెందిన శ్రీను భార్య సంధ్య (32) రత్నానగర్లో నివాసం ఉంటున్నారు. భా ర్యాభర్తల గొడవతో భార్య సంధ్య ఆది వారం రాత్రి ఇంట్లో భర్తకు చెప్పకుండా వెళ్లిపోయింది. దీంతో కాచిగూడ పోలీస్ స్టేషన్ లో భర్త శ్రీను ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## వాచ్‌మెన్ మృతి

కాచిగూడ, ఏప్రిల్ 14: ప్రమాదవశాత్తు లిఫ్ట్ గుంతలో పడిన వాచ్‌మెన్ తీవ్ర గాయాలతో దవాఖానలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఎస్సై పి.రవికుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. బేగంపేట ప్రాంతానికి చెందిన సుభాష్(48)ఈ నెల చెప్పల్ బజార్ లోని కుత్బిగూడ ప్రాంతంలో నూతనంగా నిర్మిస్తున్న వినోద్ అనే యజమాని ఇంటికి వాచ్‌మెన్‌గా చేరాడు. ఈనెల 7వ తేదీన నూతన ఇంటి నిర్మాణ పనులు చూసి తిరిగి వస్తుండగా సుభాష్ ప్రమాదవశాత్తు లిఫ్టు గుంతలో పడిపోయాడు. దీంతో తలకు, శరీరానికి బలమైన గాయాలు అయ్యాయి. అతన్ని చికిత్స కోసం ఉస్మానియా దవాఖానలో చేర్పారు. చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందినట్లు ఎస్సై రవికుమార్ తెలిపారు.

## హైదరాబాద్ హ్యాండ్‌బాల్ అసోసియేషన్ కార్యవర్గం



హైదరాబాద్ జిల్లా హ్యాండ్‌బాల్ అసోసియేషన్ నూతన కార్యవర్గం

తెలుగు యూనివర్సిటీ, ఏప్రిల్ 14. హైదరాబాద్ జిల్లా హ్యాండ్‌బాల్ అసోసియేషన్ ఎన్నికలలో నూతన కార్యవర్గం ఎన్నికైంది. 2025 నుంచి 2029 వరకు నూతన కార్యవర్గం పదవిలో ఉంటుందని తెలంగాణ హ్యాండ్‌బాల్ అసోసియేషన్ అబ్జర్వర్ బి. లక్ష్మణ్ సోమవారం ప్రకటించారు. అధ్యక్షులుగా బి. సుదర్శన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఆర్. సంజీవ్‌కుమార్, కోశాధికారిగా కె. నర్సింహా, ఉపాధ్యక్షులుగా సుధాకర్, జి. శ్రీనివాస్ రెడ్డి, వంశీమోహన్, రఫీ, సంయుక్త కార్యదర్శులుగా గణేష్, రణధీర్, అఖిలారెడ్డి, మౌనిక బనుక, పి.రమ్య, భగత్‌లాల్, రాజ్‌కుమార్‌లు ఎన్నికైనట్లు ఆయన వెల్లడించారు. తెలంగాణ ఒలింపిక్ అసోసియేషన్ అబ్జర్వర్ ఉమేశ్, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ దేవేందర్ రిటర్నింగ్ అధికారిగా వ్యవహరించి నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు.

## ప్రేక్షకుడికి సందేశాన్ని అందించడమే నాటకం లక్ష్యం



వేదికపై నాటకాన్ని ప్రదర్శిస్తున్న నటీనటులు

తెలుగు యూనివర్సిటీ, ఏప్రిల్ 14 : టికెట్ కొని నాటకం ప్రజలకు చూపించాలనే లక్ష్యంతో 32 సంవత్సరాల క్రితం ఏర్పడిన రసరంజని సంస్థ 32 సంవత్సరాలు పూర్తి చేసుకుని 33వ సంవత్సరంలోకి అడుగుపెడుతుంది. నాటకరంగం విలసిల్లాలని ఆకాంక్షించిన ప్రముఖులు హెచ్.జే. దొర, గరిమెళ్ల రామమూర్తి, జె.వి. సోమయాజులు, చాట్ల శ్రీరాములు, దుగ్గిరాల సోమేశ్వరరావు లాంటి దిగ్గజాల ఆలోచనలతో నెలకొల్పబడిన రసరంజని సగటు ప్రేక్షకుడికి నాటకం చూపించి సందేశాన్ని పంచేల వెలుగొందుతోంది. రవీంద్రభారతిలో రసరంజని నాటకోత్సవాలలో రోజుకొక నాటకంతో వేదికపై ప్రదర్శించి నాటకప్రియుల మనసులో చెరగని ముద్ర వేసుకుంది. విశ్రాంత ఐఏఎస్ అధికారి డాక్టర్ కె.వి. రమణాచారి నేతృత్వంలో మార్చి 25న కోనేటి సుబ్బారాజు రచించి దర్శకత్వం వహించిన పౌరాణిక నాటకం నర్తనశాల నేత్రపర్వంగా సాగి ప్రేక్షకులను కట్టిపడేసింది. 26న కొడాలి గోపాలరావు రచించిన చైర్మన్ నాటకం ప్రదర్శించి ప్రేక్షకుల మన్ననలు పొందారు. 27న పిన్నమనేని మృత్యుంజయరావు రచన ధర్మోరక్షితి నాటకంలో యువతీ యువకులు రంగస్థలం మెరిసేల నృత్యగాన సంభాషణలతో ఆసాంతం ప్రేక్షకుల కరతాళధ్వనుల మధ్య నాటకాల పండుగను ముగించింది.

## ఆదర్శ దంపతులకు విశిష్ట సేవ పురస్కారాలు ప్రదానం



ఆదర్శదంపతులకు పూరస్కారం అందజేస్తున్న అతిథులు

అబిడ్స్, ఏప్రిల్ 14 : శ్రీవిశ్వావాసు నామ సంవత్సర ఉగాది వేడుకలు, ఉగాది విశిష్ట సేవా పురస్కారాలను ఆదర్శదంపతులకు అందించి సన్మానించి అభినందిం చారు. గన్ ఫౌండ్రిలోని ఎస్బీఐ బిల్డింగ్ లోని మీటింగ్ హాల్‌లో ప్రభాస్‌కార్ భవనంలో యునెస్కో క్లబ్ ఆఫ్ గుంటూరు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ సెక్రెటరీ పబ్లిక్ హెల్త్ ఇంజినీరింగ్ డిపార్ట్మెంట్ మధ్యప్రదేశ్ మరియు ఐఏఎస్ శ్రీ పరికిపండ్ల నరహరి ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగించారు. భారత యూనిస్కో క్లబ్ జాతీయ ప్రధాన కార్యదర్శి యోగేశ్ కుల శ్రేష్ట, భారత శరీర అవయవ దాతల సంఘం అధ్యక్షురాలు సీతామాలక్ష్మి, తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ రాష్ట్ర శాఖ అధ్యక్షులు డాక్టర్ రాజనారాయణ ముదిరాజ్ అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. రామనాదం పరమేశ్వరరావు ఫౌండర్ అండ్ ప్రెసిడెంట్ ఆఫ్ గుంటూరు మరియు కోఆర్డినేటర్ సౌత్ ఇండియా యునెస్కో క్లబ్ అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథి ఐఏఎస్ నరహరి మాట్లాడుతూ సమాజంలో నిస్వార్ధంగా విశిష్ట సేవలను అందించిన వారిని గుర్తించి యునెస్కో వారు తగిన విధంగా సన్మానించడం వారిని మరింత ప్రోత్సహించినట్లయి ఉత్సాహంతో మరింత సేవలు చేస్తారన్నారు. పురస్కార గ్రహీతలందరినీ అభినందించి ఘనంగా పూలమాల, జ్ఞాపిక, కండువా, ప్రశంసా పత్రంతో ఘనంగా సన్మానించి అవార్డును ప్రదానం చేశారు. ఉగాది విశిష్ట పురస్కారం 2025 ను ప్రముఖ సోషల్ యాక్టివిస్ట్ వికాస్ భారతి చారిటబుల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్ట్ కె రాజగోపాల్‌రెడ్డి నీ ముఖ్య అతిథి శ్రీ నరహరి శాలువా, జ్ఞాపిక, కండువా, ప్రశంసా పత్రంతో ఘనంగా సన్మానించి ఉగాది విశిష్ట పురస్కారం 2025 అందజేశారు. ఉస్మానియా యూనివర్సిటీ రిటైర్డ్ అడ్మినిస్ట్రేటర్ ఆఫీసర్ డాక్టర్ ఆనంద్ వందన సమర్పణ చేశారు. తెలంగాణ ఆరెకటిక సంఘం కార్వాన్ డివిజన్ నాయకుడు సూర్య వంశీ సూర్య తమ సంఘం ఆధ్వర్యంలో శ్రీ రాంగోపాల్ రెడ్డికి ఘనంగా సన్మానించారు

## రేపు బిరుదురాజు..శతజయంతి సభ

తెలుగు యూనివర్సిటీ, ఏప్రిల్ 14: సాహిత్య అకాడమీ, శ్రీకృష్ణదేవరాయ తెలుగు భాషా నిలయం సంయుక్తాధ్వర్యంలో ఏప్రిల్ 16న బుధవారం ఉదయం 10 నుంచి నాంపల్లిలో గల తెలుగు విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో ఆచార్య బిరుదురాజు రామరాజు శత జయంతి సందర్భంగా సదస్సులను నిర్వహిస్తున్నట్లు భాషా నిలయం గౌరవ కార్యదర్శి టి. ఉడయవర్లు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. బిరుదురాజు రామరాజు సారస్వత వ్యాసాల పుస్తకాలు, శతజయంతి స్మారక సంచిక ఆవిష్కరణ జరుగుతుందని వెల్లడించారు.



ఐసీఈయూ హైదరాబాద్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతిని ఎల్ఐసీ హైదరాబాద్ డివిజనల్ ఆఫీసు ప్రాంగణంలో నిర్వహించారు. ఈ కర్యాక్రమంలో ఏఐఐఈఏ జాతీయ పూర్వ ప్రధాన కార్యదర్శి కే వేణుగోపాల్, మాడభూషి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు. – అబిడ్స్

## మానవసేవే మాధవ సేవ జేసీఐ బంజారా లక్ష్యం



దివ్యాంగులకు కృత్రిమ అవయవాలను పంపిణీ చేసిన జేసీఐ ప్రతినిధులు

తెలుగు యూనివర్సిటీ, ఏప్రిల్ 14: మానవసేవే మాధవ సేవ లక్ష్యంగా జేసీఐ బంజారా హైదరాబాద్ స్వచ్ఛంద సంస్థ కృషి చేస్తుందని జేసీఐ జాతీయ అధ్యక్షుడు జేఎఫ్ఎస్ అన్కూరు అన్నారు. జూనియర్ ఛాంబర్ ఇంటర్నేషనల్ 43వ వార్షికోత్సవం సందర్భంగా రెడ్‌హిల్స్‌లోని ఫ్యాప్సీలో జేసీఐ బంజారా హైదరాబాద్ అధ్యక్షుడు సర్వేష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో 104మంది దివ్యాంగులకు కృత్రిమ అవయవాలను అందజేశారు. ఈ సందర్భంగా జాతీయ అధ్యక్షుడు అన్కూరు మట్లాడుతూ.. 2025 సంవత్సరంలో 365మందికి కృత్రిమ అవయవాలను అందించే క్రమంలో జనవరి 1 నుంచి అనేక మందికి అందించామని తెలిపారు. జనవరి నుంచి ఏప్రిల్ 13కు 104రోజులు పూర్తైన సందర్భంగా నేడు 104మందికి దివ్యాంగులు, ప్రమాదాలలో అవయవాలను కోల్పోయినవారికి కృత్రిమ అవయవాలను అందజేసినట్లు పేర్కొన్నారు. అవయవాలను ప్రజలు కోల్పోతున్న కారణాలను అన్వేషించి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లేలా కృషి చేస్తామని సర్వేశ్ వెల్లడించారు. జేసీఐలో సభ్యులుగా ఐదు లక్షల మంది ఉన్నారని తెలిపారు. గత నాలుగు దశాబ్దాలుగా జేసీఐ సేవా కార్యక్రమాల ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన వసతుల కల్పన, దివ్యాంగులకు, పేదలకు చేయూత తదితర కార్యక్రమాలు చేస్తున్నట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో సభ్యులు చతుర్వేది, వినయ్ మెహతా తదితరులు పాల్గొన్నారు.